69)పాడి/తోడి

ప॥ వేసరకు వీడేల యనకుము విడువ నిన్నిక శరణు చొచ్చితి।
నీసరెవ్వరు లేరు వెదకిన నిండుబండికి జేట వేగా॥

చ॥ మీరునాకు గలరు నేనేమి సేసిన గాతురనియెడి।
ధీరతను జము సరకు గొనకే తివిరి సేసితి బాపము।
వోరసేయుచు నెంతలేదని వూరకే మీరుంటిరేనియు।
వారికిని గొరగాను నేనెవ్వరిని నెఱుగను మిమ్మెకాని॥

చ॥ మిమ్ము గొలిచినగర్వమున నేమీ జేయక కాలమందే।
నమ్మి కర్మములెల్ల మానితి నాకునాకే వేసరి;।
దొమ్మి కోపక మీకు నాకును దూరమనుచు బరాకుచేసిన।
యిమ్మలను నన్నవియు రోసును యేల నా కవి నీవేకాక॥

చ॥ నీకు మొక్కినమందెమేళము నే నొక కొండసేసుక।
లోకములదేవతలకెల్లను లోను వెలిగానైతి।
యీకడను శ్రీవేంకటేశుడ యిప్పుడిటు ననుగరుణజూచితి।
చేకొనుచు వారె మెత్తురు చెలగి నీకింకరుడనుచు॥